ఆధ్యాత్మిక మండలి సమావేశం

చంద్రగిరి: మండలంలోని దిగువవారిపల్లెలో ఆదివారం ఏపీ ఆధ్యాత్మిక మండలి సమావేశం నిర్వహించారు. మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.ఎస్ గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర సరస్వతికి పద్మవిభూషణ్ ఇవ్వాలని తీర్మానించారు. ఫిబ్రవరి నెలలో టీటీడీ ఆధ్వర్యంలో జరిగే పీఠాధిపతులు, ధర్మాధికారుల సమావేశ స్థలానికి టీటీడీ మాజీ చైర్మన్ చెలికాని అన్నారావు పేరు పెట్టాలని కోరారు.

పెద్ద శేష వాహనంపై శ్రీమూలస్థాన ఎల్లమ్మ

చంద్రగిరి: సంక్రాంతి మహోత్సవాల్లో భాగంగా చంద్రగిరి గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ దేవి ఆలయంలో ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం శ్రీగజలక్ష్మీ అలంకరణలో గజవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈఓ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.


శ్రీలక్ష్మీ అలంకరణలో శ్రీమూలస్థాన ఎల్లమ్మ

కనుల పండువగా గోదాదేవి కల్యాణోత్సవం

తిరుపతి కల్చరల్: పవిత్రమైన ధనుర్మాసం ముగింపు సందర్భంగా అన్నమాచార్య కళా మందిరంలో ఆదివారం శ్రీగోదాదేవి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం తిరుపతికి చెందిన ఎం.భానుజ బృందం గోదాదేవి వైభవాన్ని చాటే నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రాజెక్టు ఆధ్వర్యంలో అన్నమాచార్య కళా మందిరంలో డిసెంబర్ 17 నుంచి నెల రోజులపాటు చేపట్టిన తిరుప్పావై ప్రవచనాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ఏఈవో శ్రీరాములు, సూపరింటెండెంట్ రామచంద్ర, పురుషోత్తం పాల్గొన్నారు.


కల్యాణ వేదికపై కొలువైన శ్రీగోదాదేవి, శ్రీరంగనాథ స్వామివారు

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

తిరుపతి కల్చరల్: శానప్ప కాలనీ, ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆదివారం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాపూరు ప్రసాద్‌బాబు ఆవిష్కరించారు. ఉదయ్‌కుమార్, వెంకట్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.




తిరుపతి చిగురువాడ రోడ్డులోని సీపీఆర్ గోల్డెన్ ఫామ్స్ విల్లాస్‌లోని బోగి సంబరాలను నిర్వహిస్తున్న సీపీఆర్ కన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్స్ మహిళలు

కాపులకు 75 సీట్లతో పాటు సీఎం పదవి ఇవ్వాలి

తిరుపతి కల్చరల్: టీడీపీ పాలనలో కాపు, బలిజ సామాజిక వర్గాన్ని విస్మరించిన చంద్రబాబు నేడు ఓట్ల కోసం పొత్తులు సాగిస్తున్నారని, టీడీపీతో పొత్తు నేపథ్యంలో కాపులకు 75 సీట్లు కేటాయింపుతోపాటు మొదటి రెండున్నరేళ్ల పాటు సీఎం పదవి ఇవ్వాలని చంద్రబాబును పవన్ కల్యాణ్ డిమాండ్ చేయాలని కాపునాడు నేతలు కోరారు. రాష్ట్ర వ్యాప్త వ్యాప్త పర్యటనలో భాగంగా తిరుపతికి విచ్చేసిన కాపునాడు జాతీయ అధ్యక్షుడు రమేష్ నాయుడు, రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస నాయుడు, కాపు నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా చంద్రబాబు నాయుడు పెద్దన్న పాత్ర వహించి ముఖ్యమంత్రి పదవి మొదటి రెండున్నర ఏళ్లు కాపులకు కేటాయించాలన్నారు.